# రైతు చెంతకే భూధార్?



07

భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు.

W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక






26-1-2026

భద్రాద్రి కొత్తగూడెం



# వెలుగుల సింగరేణిని అభివృద్ధిలో నిలుపుదాం

## సంస్థ కార్మికుల శ్రమ మరువలేనిది

- కంపెనీ భవిష్యత్తు కోసం కలిసి పని చేయాలి
- కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- సింగరేణి బొగ్గు గనుల్లో పర్యటన
- కంపెనీ అభివృద్ధిపై అధికారులకు సూచనలు
- తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

సింగరేణి భవిష్యత్తు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటనలు భాగంగా ఆదివారం ఆయన సింగరేణి బొగ్గు గనులలో పర్యటించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా పరిధిలోని 74 ఏళ్ల నాటి పీవీకే-5 అండర్?గ్రౌండ్ మైన్ ఆవరణలో బొగ్గుగని కార్మికులతో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు అండర్ గ్రౌండ్‌లో పనిచేస్తున్నారని వారందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

భద్రాద్రి బ్యూరో
మహా

05

### అంకితభావంతో పనిచేద్దాం..

మనమంతా మరింత అంకితభావంతో పని సింగరేణి అభివృద్ధిలోకి ముందుకు తీసుకువెళ్దామని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తాను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నర అయిందన్నారు. ఓసారి హైదరాబాద్ సింగరేణి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లుగా చెప్పారు. సింగరేణి గురించి నిరంతరం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. 25 లక్షల కుటుంబాలు ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ది పొందుతున్నాయని వివరించారు.



03

# జనం మెచ్చిన వారికే టికెట్లు

## మంత్రి పొంగులేటి

“మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి-ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.



04

# బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

## రూ.60 లక్షల వ్యయం

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ నగర్ లో రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తొలగి మణుగూరు ప్రాంత అభివృద్ధికి ఇది కీలకంగా నిలుస్తుందని తెలిపారు.

# టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత

- ముస్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి
- పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి
- సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం





**ఖమ్మం, మహా:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బి-ఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు. పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం సహజం. కానీ బి-ఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కో-ఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు."ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే, భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

## బాలప్పేట గ్రామంలో ఉప్పలమ్మ, యల్లమ్మ తల్లి కార్యక్రమం

**హాజరైన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు..**



**తల్లాడ, జనవరి, 25, (మహా):** తల్లాడ మండలంలోని బాలప్పేట గ్రామానికి చెందిన గొడ్ల అర్జున్ రావు, లక్ష్మి దంపతులు ఆదివారం ఉప్పలమ్మ, యల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్జున్ దంపతులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాలప్పేట మాజీ సర్పంచ్ కోసూరు నరసింహారావు, మారెళ్ళ దేవేందర్ రావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరావు, చిట్టెం నరసింహారావు, గజ్జల మోహన్ రావు, పడాల శ్రీనివాసరావు, గొడ్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి ఆదినారాయణ, గోవిందు సురేష్ పిన్ని హరీష్, ఇస్నపల్లి శ్రీనివాస్, కందుల నారాయణ, ఇస్నపల్లి ప్రశాంత్, స్థానికులు పాల్గొన్నారు.



## ఐద్వా మహాసభలకు వెళ్లిన మహిళలు

**తల్లాడ, జనవరి, 25, (మహా):** తల్లాడ మండలంలోని పలు గ్రామాల నుండి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ మహాసభలకు హైదరాబాద్ వెళ్లిన మహిళా కార్యకర్తలు ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా నాయకురాలు సేలం పకీరమ్మ జండా ఊపి బయలుదేరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కాలంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలను బానిసలుగా చేసే మనువాద సిద్ధాంతాన్ని తీసుకువచ్చే పరిస్థితి ఉందని మహిళలపై జరుగుతున్న దాడులకు ప్రధాన కారణమైన మద్యాన్ని ప్రభుత్వం నిషేధించాలని పలు డిమాండ్లతో ఈ మహాసభ జరుగుతుందని భవిష్యత్తు మూడు సంవత్సరాల కు సంబంధించి పోరాట రూపకల్పన ఈ మహాసభల్లో జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పేరసాని లత తమ్మిశెట్టి నాగమణి మన్యం స్వరూప ఇస్నేపల్లి యశోద విజయమ్మ నిర్మలమ్మ తిరుమల కుమారి లక్ష్మి తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధం

**తల్లాడ, జనవరి 25 ( మహా):** సమాజంలో ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, ఓటు అనే వజ్రాయుధం ద్వారా మంచి పరిపాలన అందించే నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చునని తల్లాడ తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ సూచించారు. ఆదివారం తల్లాడ పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్ బాబు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), కోటగిరి విద్యాసంస్థల అధినేత కోటగిరి ప్రవీణ్ పాల్గొన్నారు.





## సామ్రాజ్యంకు నివాళులు అర్పించిన బీజేపీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు

**తల్లాడ, మహా:** తల్లాడ మండల ఉపాధ్యక్షులు గొల్లమండల నరేష్ మాతృమూర్తి, గొల్లమండల సామ్రాజ్యం దశదిన కార్యక్రమం తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా కౌన్సిల్ మెంబెర్ గాదె కృష్ణారావు జిల్లా నాయకులు సంగీతం సాయిచంద్ పాల్గొని దివంగత గొల్లమండల సామ్రాజ్యం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లమండల సామ్రాజ్యం కుటుంబానికి, సమాజానికి ఆదర్శప్రాయమైన జీవితం గడిపారని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అలాగే ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిడిశెట్టి యుగేందర్, కళావతి దంపతుల మనవరాళ్ళు మీనాక్షి, సహస్ర ఓణీల అలంకరణ వేడుక ఆదివారం ఖమ్మంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, వడ్డే రామారావు, గోవిందు శ్రీనివాసరావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదా నరసింహారావు, పిన్ని కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
26-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు

- జనం మెచ్చిన వారికే టికెట్లు...!
- పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది
- శివరాత్రి లోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి!
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం,మహా :** "మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి-ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జీలు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

### సర్వేల ఆధారంగానే ఎంపిక

టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు" అన్నారు.

### రెచ్చగొడితే మోసపోవద్దు

పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు. "అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కో-ఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. లిపార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది" అని హెచ్చరించారు.

### మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం

ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### కార్యకర్తలే నా బలం

"మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది" అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# సింగరేణి సంస్థలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ (జే.వి.ఆర్ ఓ.సి-11 ప్రాజెక్ట్ ఆఫీసర్)



కాట్ల. వెంకటేశ్వరరావు (ఈ.పి ఆపరేటర్)



నీలపాల రామారావు (ఎలక్ట్రీషియన్)



పల్లెవేల. సూర్యప్రకాశ రావు (హెడ్ ఓర్ మ్యాన్)



జి.నాగేశ్వరరావు (కిష్టారం ఓ సి,హెడ్ ఓవర్ మాన్)

**సత్తుపల్లి, మహా:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఏరియా సింగరేణి సంస్థలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులను"బెస్ట్ ఎంప్లాయ్" బిరుదుతో సత్కరించనున్నారు. తమకు కేటాయించిన శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగస్తుల జాబితాను సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉత్తమ అధికారిగా జే.వి.ఆర్ ఓ.సి--శ్రీశ్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, జే.వి.ఆర్ ఓ.సి--శ్రీశ్రీ ఈ.పి ఆపరేటర్ కాట్ల వెంకటేశ్వరరావు, జే.వి.ఆర్ ఓ.సి --శ్రీశ్రీ హెడ్ ఓర్ మ్యాన్ పల్లెవేల సూర్య ప్రకాష్ రావు, జే.వి.ఆర్ ఓ.సి--శ్రీశ్రీ ఎలక్ట్రిషన్ నీలపాల రామారావు, కిష్టారం ఓ.సి కన్వేయర్ ఆపరేటర్ కేడం కోటేశ్వరరావు, కిష్టారం ఓ.సి హెడ్ ఓవర్ మాన్ గంగ ధరణి నాగేశ్వరరావు, జే.వి.ఆర్ ఓ.సి సి.హెచ్.పి సీనియర్ అసిస్టెంట్ అయులూరి ప్రభు శేఖర్ రెడ్డి లు ఉత్తమ ఉద్యోగస్తులుగా ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తమ ఉద్యోగస్తులకు గణతంత్ర దినోత్సవ వేడుకలో జి.ఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ అధికారిగా ఎంపికైన జే.వి.ఆర్ ఓ.సి--శ్రీశ్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఈ.పి ఆపరేటర్ కాట్ల వెంకటేశ్వరరావు లను సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్ సన్మానించి ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు.

# నేటి నుంచి ఉపాధి హామీ పనులు ప్రారంభం



**చర్ల మహా:** మండలంలోని 26 గ్రామపంచాయతీ పరిధిలో గల గ్రామాలలో నేటి నుంచి ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తున్నట్లు గా ఏపీవో ఈసీ సాంబశివరావు తెలిపారు. అందులో భాగంగానే ఆదివారం నాడు ఆయా గ్రామాలలోని ఉపాధి హామీ పనులను మొదలు పెట్టుట కొరకు లేబర్ మోబిలైజేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీలో కూడా ఉపాధి హామీ పనులు చేసుకునేటట్లుగా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలిపారు. మండలంలోని ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడం కోసం పదిమంది పిల్డ్అసిస్టెంట్లు ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు డిఆర్డిఓ ఆదేశాల ప్రకారం ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తారని ఆయన అన్నారు. కావున జాబు కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో ఈసీ ఉర్సు సాంబశివరావు తెలిపారు.

# ఇద్దరు వ్యక్తులపె అట్రాసిటీ కేసు నమోదు

**దమ్మపేట ,మహా :** మండల పరిదిలోని పట్వారిగూడెం కు చెందిన ఓ ఇద్లరు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదైనట్లు పోలీసు యసై. సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వివరాలను పరిశీలిస్తే పట్వారి గూడెం గ్రామానికి చెందిన కొనకళ్ల సురేష్ ,రమేలు అదే గ్రామానికి చెందిన గోళ్ళ ప్రసాద్ తో వివాదం జరుగుతుంది. ఆ క్రమంలో ఇరు పక్షాల మధ్యన పెద్దమనుషులుగా వ్యవహరించేందుకు పంచాయతీ సర్పంచ్ ఐనటువంటి కూరం అర్జున్ రావు ను ప్రసాద్ సంప్రదించాడు. వివాదాన్ని సర్దుమణిగించేందుకు ప్రయత్నించిన సర్పంచ్ పై సురేష్ ,రమేష్ లు ఉద్దేశ్యపూర్వకంగా నే దాడి చేసి చంపుతామంటూ బెదిరించారని సర్పంచ్ ఫిర్యాదు మేరకు సురేష్ ,రమేష్ లపై కేసు నమోదు చేసినట్లు యసై.తెలిపారు.

## వైరా మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో బీజేపీ పోటీకి సిద్ధం



**వైరా, మహా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన జాబితాను రెండు, మూడు రోజుల్లోనే వెల్లడిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ప్రచారాన్ని కూడా భారీ ఎత్తున చేపడుతామని, గెలుపు గుర్రాలను ఎంపిక చేసి బరిలో ఉంటామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను మంజూరు చేసి పట్టణాలను అభివృద్ధి చేస్తుందని గుర్తు చేశారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా వెంకట్రావు జన్మదినవేడుకలు



**చర్ల మహా:** ఈ సందర్భంగా కేకు కట్ చేసి వెంకట్రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశం నికి ఆహ్వానితులుగా టి పి సి సి జనరల్ సెక్రటరీ నల్లపూ దుర్గాప్రసాద్ గారు విచ్చేశారు మరియు పోలిన లంకరాజుగారు బ్రహ్మానంద రెడ్డి గారు ముమ్మనేని అరవిందు గారు కాపురం నాగరాజు విజయ నాయుడు తడికల లలయ్య గారు వఇ ఉపసర్పంచ్ శివ తోటమాల రవి టీమ్ మండలం లోని గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కాపుల శారదా, కానీతి రామకృష్ణ, కానీతి రమాదేవి, చికాలా గౌతమి, తెలం లక్ష్మన్ రావు, మరియు ఉపసర్పంచ్ సతీష్ ఇరపా రుక్మిణి, ఆకుల వీర్రాజు, బలిపాటి రాజు గారు మరియు మహిళా నాయకురాలు సోయం క్రిష్ణవేణి కట అమ్మాజీ సుజాత తెలం వెంకటరావు గారి అభిమానులు పోలిన రాములు గారు కొత్తపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు పాలుగోన్నారు ఈ కార్యక్రమం అనంతరం చర్ల పిహెచ్సి మరియు శ్రీనివాస క్లినిక్ మరియు సత్యనారాయణపురం పిహెచ్సి లో పండ్లు మరియు బ్రెడ్లు పంచడం జరిగింది.

## బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, జనవరి 25 మహా:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర శ్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.రమేష్. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.





# బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

**మణుగూరు టౌన్, మహా:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ నగర్ లో రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తొలగి మణుగూరు ప్రాంత అభివృద్ధికి ఇది కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు ,ఏఈ సత్య ,డీఈ శ్రీనివాస్ ,వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ ,సానిటరీ రత్నాకర్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా సమితిసింగారం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ వార్డు సభ్యులు మాదాడి రాజేష్ , కొలపిన్ని మానస , కృష్ణవేణి 12 టైర్ యూనియన్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు , జీవి , చింతల కృష్ణ వెంకన్న సీని యర్ కాంగ్రెస్ నాయకులు బానోతు లక్ష్మణ్ , కురం రవి , రామ్ రెడ్డి , ఆదిలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

**నేలకొండపల్లి, జనవరి 25 మహా:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాముల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...ఓటు యొక్క విశిష్టత ను వివరించారు. ఓటు వజ్రాయుధం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ నరసింహారావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, రవి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ముగిసిన రామదాసు జయంతి ఉత్సవాలు

**నేలకొండపల్లి, మహా:** పరమభక్తుడు...కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ఆదివారం తో ముగిశాయి. వాగ్గేయకారుడు భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లో ఆయన ధ్యాన మందిరంలో ప్రతీ ఏటా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. భాషా సాంస్కృతిక శాఖ, ఖమ్మం జిల్లాలి అధికార యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది 23, 24, 25 తేదీలలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ ఉత్సవాల పట్ల ఇటు భద్రాచలం దేవస్థానం కానీ, అటు జిల్లా అధికారులు కానీ పట్టించుకోలేదని విమర్శలు వినవస్తున్నాయి. ముగింపు సందర్భంగా ఖమ్మం, కరీంనగర్, హైద్రాబాద్, నేలకొండపల్లి . తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. మొత్తం మీద మూడు రోజుల పాటు జయంతి ఉత్సవాలను మమ అనిపించారని భక్తులు భగ్గుమంటున్నారు.

# వెలుగుల సింగరేణిని అభివృద్ధిలో నిలుపుదాం






**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి భవిష్యత్తు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటనలు భాగంగా ఆదివారం ఆయన సింగరేణి బొగ్గు గనులలో పర్యటించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా పరిధిలోని 74 ఏళ్ల నాటి పీవీకే–5 అండర్?గ్రౌండ్ మైన్ ఆవరణలో బొగ్గుగని కార్మికులతో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్నారని వారందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. 136 చరిత్ర గల సింగరేణి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఒక ప్రత్యేకమైన సంస్థగా నిలిచిందన్నారు. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తుందని వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ గనిలోకి రావడం జరిగిందన్నారు. ఇవాళ ఈ శాఖకు మంత్రిగా వస్తానని ఏనాడూ ఊహించలేదని పేర్కొన్నారు. ఇది నాకు గర్వకారణం అన్నారు. తాను తెలంగాణ పోరుయాత్ర చేపట్టినపుడు కూడా ఈ సింగరేణి ప్రాంతంలో అద్భుతమైన స్పందన లభించిందని చెప్పారు.

## మనమంతా మరింత అంకితభావంతో పనిచేద్దాం..

మనమంతా మరింత అంకితభావంతో పని సింగరేణి అభివృద్ధిలోకి ముందుకు తీసుకువెళ్దామని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తాను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నర అయిందన్నారు. ఓసారి హైదరాబాద్ సింగరేణి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లుగా చెప్పారు. సింగరేణి గురించి నిరంతరం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. 25 లక్షల కుటుంబాలు ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ది పొందుతున్నాయని వివరించారు. మన ఉద్యోగం.. మన కుటుంబం కోసమే కాకుండా.. దేశ సేవగా భావించాలన్నారు. మీ శ్రమ ద్వారా ఈ దేశంలో మారుమూల ప్రాంతాల్లోని అనేక ఇళ్లలో వెలుగులు అందుతున్నాయని తెలిపారు. దేశంలో 74 శాతం విద్యుత్ బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతుందన్నారు. ఇందులో మీ శ్రమ కారణంగానే వివిధ రంగాల్లో కోట్లాది మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. గతంలో బొగ్గు వెలికితీత చాలా ప్రమాదకరంగా ఉండేదని అప్పుడు కూడా మీరు ప్రాణాలను లెక్కచేయకుండా పని చేశారని తెలిపారు. ఇవాళ సాంకేతికత పెరిగిందన్నారు. భద్రతా ప్రమాణాలు సైతం పెరిగాయని వివరించారు. మాకు ప్రతి కార్మికుడి ప్రాణం విలువైనదని అందుకే జీరో యాక్సిడెంట్ మైన్ పాలసీతో ముందుకెళ్లాలని కోల్ కంపెనీలకు సూచిస్తున్నట్లుగా చెప్పారు. దురదృష్టవశాత్తూ కార్మికులకు ఏమైనా జరిగితే వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే బాధ్యత కంపెనీ లేదని అందుకే దేశవ్యాప్తంగా 4 లక్షల మంది బొగ్గు గని కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చామని చెప్పారు. ఇవాళ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో కార్పొరేట్ సంస్థల్లో అమలు చేస్తున్నట్లుగా తెలిపారు. సింగరేణిలోని దాదాపుగా 50వేల మంది కార్మికులు వారి కుటుంబాలు అనుబంధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారెందరికో ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. మన సింగరేణి పరిస్థితి ఊహించినత గొప్పగా లేదన్నారు. అందుకే ఈ సంస్థను మనం రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాలన్నారు. సంస్థ బాగుంటేనే మనమంతా బాగుంటామన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి రాత్రనక పగలనక పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్, రూపేందర్ బ్రార్ ఐఆర్ఎస్(ఐటి), అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రూ, డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, అడ్వైజర్ కోల్ మినిస్ట్రీ బి.వీర రెడ్డి పాల్గొన్నారు.

## ఖర్చులను తగ్గించుకోవాలి...

మీ ముందు దాచిపెట్టాల్సిందేమీ లేదని మీకు అన్నీ తెలుసు కనుక అందుకే ఖర్చులను తగ్గించుకుని ముందుకు వెళ్లాలని మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ఖర్చు తగ్గించుకోవడంతోపాటు ఉత్పత్తిని పెంచాలన్నారు. అందులోనూ నాణ్యమైనటువంటి బొగ్గు ఉత్పత్తి జరగాలన్నారు. తాను ముఖ్యమంత్రి, సీఎండీ మొదలుకుని సామాన్య కార్మికుడి వరకు మనమంతా సింగరేణి కుటుంబ సభ్యులమని రానున్న రోజుల్లో మనమంతా మరింత కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్లో పోటీతత్వం పెరిగిందన్నారు. ఇతర దేశాలనుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నుంచి బయటకు రావాలన్నారు. మన దేశం నుంచి బొగ్గు ఎగుమతి జరగాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన అని చెప్పారు. మన బొగ్గు నాణ్యత పెరిగితేనే ఇతరదేశాల నుంచి దిగుమతి తగ్గుతుందన్నారు. ప్రతి కార్మికుడికీ దేశం గురించి వాస్తవ పరిస్థితుల గురించి ప్రధానమంత్రి మోదీ ఆలోచన గురించి తెలియాలని అప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలమన్నారు.

## సింగరేణికి అన్ని రకాల సహాయం చేస్తా..

**తెలంగాణ బిడ్డగా కేంద్ర మంత్రిగా నేను సింగరేణికి అన్నిరకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు పేర్కొన్నారు. కార్మికులు ఐకమత్యంతో పనిచేయాలని సంస్థను కాపాడుకోవాలన్నారు. మిగిలిన బొగ్గు ఉత్పత్తి సంస్థలతో పోలిస్తే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి ధర ఎక్కువగా ఉందని ఇదే విషయాన్ని అధికారులకు కూడా చెప్పినట్లు వివరించారు.**

# మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణ



**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతానికి శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మహిళా మండల భవనం వద్ద మదర్ థెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి సీనియర్ కమ్యూనిటీ బేసిక్ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి) లు ఉమా, దీవెనా పాల్గొని శిక్షణ ఇవ్వడం జరిగింది.స్వయం సహాయక సంఘాల్లో ప్రతి నెలా పొదుపులు అప్పులు బ్యాంకు రుణాలు శ్రీనిధి అప్పులు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలని అంశాలపై సుదీర్ఘంగా చెప్పడం జరిగింది. గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ సంఘాల్లో పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలపై వివరించడం జరిగింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లోని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల నుంచి అధ్యక్షులు పాల్గొని శిక్షణ కార్యక్రమాని విజయవంతం చేశారు.అనంతరం ఏపిఎం సురేందర్ బాబు మాట్లాడారు... మహిళా సంఘాల సభ్యులందరూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని మహిళలను కోరారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్య, కార్యదర్శి కరుణా, కోశాధికారి కవితా సిసి లు పెరుగు మల్లయ్య, వేంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మండల మహిళా సమాఖ్య సభ్యులు మల్లెబోయిన పుష్ప, కట్టెకొల లావణ్య, మార్తి శ్రీలక్ష్మి, కవిత, పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ. 30 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి కార్మికులకు రూ. 30 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వడంతో పాటు సింగరేణి క్వార్టర్లను మాజీ కార్మికులకే కేటాయించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌస్?లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన మెమోరాండంను మంత్రికి అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కూనంనేని సింగరేణి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు పెనగడప, పూనుకుడుచెలక, రాంపూర్, గుండాలలో తక్షణమే కొత్త భూగర్భ బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు రూ.30 లక్షల వడ్డీ లేని గృహ రుణాలను అందించాలని అలాగే పదవీ విరమణ చేసిన వారికి కనీస పెన్షన్ రూ.10 వేలకు తగ్గకుండా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పాత సింగరేణి క్వార్టర్లను కూల్చివేయకుండా, ప్రస్తుతం నివసిస్తున్న మాజీ కార్మికులకే వాటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికుల కార్పొరేట్ మెడికల్ బోర్డును ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు నెరేళ్ల రమేష్, పి.సత్యనారాయణచారి వున్నారు.



# అన్ని వార్డుల్లో అభ్యర్థులను నిలబెట్టండి

- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కించుకోవడంతోపాటు ఇల్లెందు, అశ్వరావుపేటలో సైతం వార్డ్ మెంబర్లను మున్సిపల్ చైర్పర్సన్ లను గెల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెంకు తొలిసారిగా జరుగుతున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. లబ్ధిదారులకు ఏ పథకాలు కేంద్ర నుంచి వచ్చాయి అనేది నిశితంగా పరిశీలించాలని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత పదేళ్ల కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో తన వంతు దోపిడీ చేస్తుందన్నారు. గడచిన 12 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ప్రజల సంపదను లూటీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వల్ల తెలంగాణ ఆగమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సంక్షోభంలో సింగరేణి...

సింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షోభంలో పూర్తిగా కూరుకుపోయిందని దీనికి కారణం ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణికి రావాల్సిన దాదాపుగా 51 వేల కోట్ల బకాయిలు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం ఒక పైసా కూడా చెల్లించలేదన్నారు. బకాయిలు చెల్లించనందున సింగరేణి నష్టాల్లో నడుస్తుందన్నారు. సింగరేణికి వచ్చిన సొమ్మును ఆ రెండు పార్టీలు ఏటీఎం లాగా వాడుకుంటున్నాయని అసహనం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పోయిందన్నారు. సింగరేణిలో కొత్త మిషనరీ రక్షణకు సంబంధించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని కాంగ్రెస్ బీఆర్ఎస్ లను విమర్శించారు. సింగరేణి అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా మహాసభలకు తరలిన మహిళలు

### మహిళల పట్ల పాలకుల చిన్న చూపు: ఐద్వా నేత ఉమావతి

**కారేపల్లి, మహా:** ఐద్వా జాతీయ మహాసభలు ఆదివారం నుండి హైదరాబాదులో ప్రారంభమయ్యాయి మహాసభ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి మహిళలు బస్సులలో తరలి వెళ్లారు. ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, మండల అధ్యక్షురాలు సురబాక ధనమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఐద్వా చీరలు ధరించి మహాసభకు బస్సు లో వెళ్లారు. ఈ సందర్భంగా ఐద్వానేత కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ మహిళా సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో చర్చించి పోరాట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు మహిళలను చిన్న చూపు చూస్తూ స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కేంద్రంలోని పాలకులే కారణమనిమర్శించారు. సంఘటితంగా మహిళలు పోరాటం ద్వారానే హక్కులు సాధించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, వీరమ్మ, వజ్జా లక్ష్మి, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో ఓటర్ దినోత్సవ ర్యాలీ




**కారేపల్లి, మహా:** జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కారేపల్లి లో ఆదివారం అధికారులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా ఓటు వేస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్ ఎస్సై బైరు గోపి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, డీడీ కృష్ణయ్య, ఆర్ఐ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురానికి ‘ఆదర్శ’ హంగులు



ఖమ్మం/ఏదులాపురం,మహా : ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని వసతులతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పట్టణంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు రూ. 1.32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. చైతన్య నగర్, ఆర్?ఎస్? నగర్, కేబీఆర్ నగర్, తెల్దారుపల్లి ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఏదులాపురం పరిధిలో రూ. 57 కోట్లతో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు వెల్లడించారు. జంక్షన్ల అభివృద్ధి ద్వారా పట్టణ ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. “ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తాం” అని ప్రకటించారు. రాజకీయాలకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు. ‘ఇందిరా మహిళా శక్తి’లో భాగంగా ఆర్ఎస్ నగర్లో 37 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి కుట్టు మిషన్లను అందజేశారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే



విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచినట్లు గుర్తుచేశారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏదులాపురాన్ని రోడ్లు, డ్రైన్లు, పార్కులతో కూడిన ‘రోల్ మోడల్’ పట్టణంగా మార్చే బాధ్యతను తానే తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

# రైతు చెంతకే 'భూధార్?





ఖమ్మం,మహా: భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్?(ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్?డ్? సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

### అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్?డ్? సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

### అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు.

## ఐడిఓసిలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలు పొందాయన్నారు. అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓలు)కు అవసరమైన



కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.ఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## మున్యాతండాలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

కారేపల్లి, మహా : కారేపల్లి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల



నేలకొండపల్లి, జనవరి 25 మహా: మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో, ఇటీవల మృతి చెందిన పలు పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల గెల్లా రామారావు, శ్రీనివాసరావు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేశారు... అదేవిధంగా ఇటీవల అనారోగ్యం కారణంగా నేలకొండపల్లి మండల ఏఎంసీ డైరెక్టర్, భూక్య సిత్యా నాయక్ మాతృమూర్తి, భూక్య వాలికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ.. వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ అశోకా రాణి, ( రాధాకృష్ణమూర్తి ) ఉప సర్పంచ్ దినావత్ నాగరాజు, పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జర్రిపోతుల అంజలి, భూక్య గోబ్రియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఓటర్స్ డే వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ

తల్లాడ, మహా: అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 16 వ నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా ప్రాధాన్యత ఉంది, ప్రస్తుత పరిస్థితుల్లో ఓటు సామాన్య పౌరునికి ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. ఓటు విలువను తెలుసుకుని ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తన ఓటును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అంతేగాని డబ్బుకో, కులానికో,మతానికో వాడరాదని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటును ఒక వజ్రాయుధంగా మలుచుకుని ఉపయోగించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.సమాజ సేవకు ప్రజల పక్షాన నిలిచే నాయకత్వాన్ని బలపరిచి మహానుభావుల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి), నాయకులు మారెళ్ళ దేవేందర్,దొడ్డ చిన్న శ్రీనివాసరావు, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్),బొమ్మ గాని నాదం,గోవిందు సురేష్ ,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ఏఈఓ హసీనా, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, నాయకులు దారా కృష్ణ,కందుల నారాయణ,ఇస్నపల్లి శ్రీనివాసరావు, ఇస్నపల్లి పిచ్చయ్య,చిన్నకృష్ణ, ఇస్నపల్లి దిలీప్,రమేష్ తదితరులు ఉన్నారు



# మాజీ ఎమ్మెల్యే రేగా విస్తృత పర్యటన





**బూర్గంపాడు,మహా:** పినపాక నియోజకవర్గం లోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం విస్తృత పర్యటన చేశారు. ఈసందర్భంగా పలువురూ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను పరామర్శించి అండగా ఉంటా అని భరోసా కల్పించారు. మొండికుంట గ్రామానికి చెందిన క్రీడాకారులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆద్వర్యం లో క్రికెట్ కు సంబంధించి బ్యాట్ ల ను క్రీడాకారులకు అందజేశారు. లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ జెడ్పీటీసీ కామినేని శ్రీలత – రామకొండారెడ్డి తండ్రి ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన ఎన్ టీవీ బ్యూరో రిపోర్టర్ తాళ్ళూరి శ్రీహరికి మాతృ వియోగం కాగా ఆయనను పరామర్శించి, వారి తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గోన్నా రు. లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన పోతిరెడ్డి గోవింద రెడ్డి పరమర్శించి యోగక్షేమాన్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్,కార్యదర్శి మగ్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కొండారెడ్డి ,సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భద్రాచలంలో టాటా ఇన్సూరెన్స్ సేవలు

**భద్రాచలం, మహా:** భద్రాచలం పట్టణంలో ప్రముఖ బీమా సంస్థ టాటా ఇన్సూరెన్స్ సేవలను చీఫ్ బిజినెస్ అసోసియేట్ లీడర్ తానికొండ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ని టిన్ రెడ్డి ఫైనాన్సియల్ సర్వీసెస్ ఆఫీస్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీమా అనేది ఒక రక్షణ కవచం లాంటిదని అన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యల సమయంలో బీమా ఉంటేనే ఆర్థికంగా కుంగిపోకుండా ధీమాగా ఉండవచ్చుని తెలిపారు. గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చిన్న మొత్తంతో పొదుపు చేస్తూ పెద్ద మొత్తంలో రక్షణ పొందవచ్చుని ఆయన సూచించారు. దేశంలో ఎంతో నమ్మకమైన సంస్థగా పేరున్న టాటా గ్రూప్ కు చెందిన ఇన్సూరెన్స్ ఆఫీస్ ను ఏజెన్సీ ప్రాంత వాసులకు ఏర్పాటు చేసిన సీబీఏ తానికొండ నాగేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, సీనియర్ పార్టనర్ రామ గోపి,బామ్ రాహుల్, లీడర్లు నవీన్ రెడ్డి,నాగలక్ష్మి,జంపన్న, హరికృష్ణ,కృష్ణ,అనిల్,శివలీల,అనసూర్య దివ్య,చంద్రకళ సురేష్, వంశీ, ప్రసాద్, శివప్రసాద్, సుమన్, మహేష్, బాలాజీ, అడ్వైసర్లు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మహా శక్తి






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోదయోగ్యంగా ఎక్కువ మంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు ఉద్యమాలు పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నూతన ఓటర్లు యువత ప్రజలు అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా “భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తామని” ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపరిడెంట్ రంగ ప్రసాద్, పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా యువజన క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు యువత పాల్గొన్నారు.